# రామప్ప డిఫెన్స్ కళాశాల విద్యార్థి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు ఎంపిక

హనుమకొండ, డిసెంబర్ 11 (వుదయం జిల్లా ప్రతినిధి): హనుమకొండ ములుగు రోడ్డులో గల రామప్ప డిఫెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసిన భూపాలపల్లికి చెందిన పెద్దల అరుణ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కి ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఐలీ కర్ణాకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో జరిగిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు సెలక్షన్స్ లో మొదటి దశలో ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇందులో ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్ మరియు రీజనింగ్‌లో బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయని ఇంగ్లీష్ పేపర్ మినహా, ఈ పరీక్ష ద్విభాషా పద్ధతిలో (ఇంగ్లీష్, హిందీ) ఉంటుందని, తదుపరి దశకు వెళ్లడానికి అభ్యర్థులు కట్-ఆఫ్ మార్కులను సాధించాలని తెలిపారు.రెండవ దశలో శారీరక సామర్థ్య పరీక్ష (పీఎఫ్టీ), అనుకూలత పరీక్ష, రాత పరీక్షలో షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులను రెండవ దశకు పిలుస్తారని,ఇందులోశారీరక సామర్థ్య పరీక్ష , శారీరక కొలతల పరీక్ష, పత్రాల ధృవీకరణ,అనుకూలత పరీక్షలు ఉంటాయని, ఈ పరీక్షలు అభ్యర్థి శారీరక ఓర్పు,



సైనిక జీవితానికి అనుకూలత, పత్రాల ప్రామాణికతను అంచనా వేస్తాయని తెలిపారు. దశ 3లో వైద్య పరీక్షశారీరక, అనుకూలత పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వైమానిక దళ వైద్య బృందం ద్వారా సమగ్ర వైద్య పరీక్ష నిర్వహిస్తారని,వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నవారిని మాత్రమే తుది ఎంపిక కోసం పరిగణిస్తారని, ఈ సెలక్షన్ లోని అన్ని రౌండును పూర్తి చేసుకున్న తర్వాత ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫర్ లెటర్ రావడం జరిగిందని,ఈ సందర్భంగా పెద్దాల అరుణ్ అభినందిస్తూ గతంలో జరిగిన ఆర్మీ సెలక్షన్స్ లో 12 మంది విద్యార్థులు ఎంపికైన విషయం గుర్తు చేస్తూ ఈ విజయం మిగతా విద్యార్థులకు ప్రేరణ కావాలని ఆకాంక్షించారు. కాగా గతంలో రామప్ప కళాశాల ద్వారానే ఇంటర్మీడియట్ పూర్తిచేసిన అరుణ్ యొక్క సోదరి పెద్దాల అఖిల ఇంటర్మీడియట్ విద్యతో పాటు సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని సంపాదించి ఈ సంవత్సరంలోనే దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థ బిట్స్ పిలాని నుండి ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ తేజస్వి, వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, ఫిజికల్ కోచ్ కమల్ అకాడమిక్ కోఆర్డినేటర్ వినోద్ జోనల్ మేనేజర్ పూర్ణచందర్, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్




జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి):ఎన్నికల ఫలితాలు వచ్చినా ర్యాలీలు శోభాయాత్రలు పూర్తిగా నిషేధం అని నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు జిల్లాలో మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని తెలిపారు తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని కోడ్ కోనసాగుతున్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సిందే అన్నారు నియమాలను అతిక్రమించే వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతియుత వాతావరణం కోసం ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## బి ఆర్ ఎస్ పార్టీలో పలువురు నాయకుల చేరిక



నారాయణపేట డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి) దామరగిద్ద మండలం విఠలాపూర్ గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు, యువ నాయ కులు, కార్యకర్తలు నారాయణపేట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. విఠలాపూర్ సర్పంచ్ గా ఇ. నర్సప్పకు తాము మద్దతు ఇస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. భారీ మెజార్టీ తో గెలిపించుకొని వస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల అధ్యక్షులు సుభాష్, మాజీ ఎంపీపీ బక్క నర్సప్ప, మాజీ సర్పంచ్ పరశురామ్ రెడ్డి, జీ.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా తొలి విడుత పోలింగ్



హైదరాబాద్ డిసెంబర్ 11: రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానున్నది. రాత్రి వరకు పోలింగ్ ఫలితాలు ప్రకటించి.. ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు.తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 12,960 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు.

## మత్తు ఇంజక్షన్లు విక్రయించి..

### ఇద్దరి మృతికి కారకులైన ముగ్గురి అరెస్టు



కేశవగిరి: మత్తు సూదిమందు తీసుకుని మృతిచెందిన ఇద్దరు ఆటో డ్రైవర్ల కేసును చాంద్రాయణగుట్ట పోలీసులు ఛేదించారు. అక్రమ మార్గంలో ఇంజక్షన్లు విక్రయించిన ముగ్గురిని అరెస్టు చేశారు. ఏసీపీ ఎ.సుధాకర్, సీఐ ఆర్.గోపి, ఎస్సై జె.కిరణ్‌కుమార్‌లతో కలిసి సౌత్‌ఈస్ట్‌జోన్ అదనపు డీసీపీ కె.శ్రీకాంత్ బుధవారం కేసు వివరాలు వెల్లడించారు. పాతబస్తీ రియాసత్‌నగర్ నివాసి సయ్యద్ ఇర్ఫాన్(29) ఆటోడ్రైవర్. ఈనెల 2వ తేదీ రాత్రి తన స్నేహితుడు సైఫ్ బిన్ అక్రమ్(21)తో కలిసి వట్టేపల్లికి ఆటోలో వెళ్లాడు. ఇర్ఫాన్ తన స్నేహితుడు, పహాడీషరీఫ్ ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ జహంగీర్‌ఖాన్(25)కు ఫోన్ చేసి మత్తు సూదిమందు తీసుకురావాలని కోరాడు. జహంగీర్‌ఖాన్ పహాడీషరీఫ్ ఎస్సీబస్తీకి చెందిన యంజాల కల్యాణ్(23)ను సంప్రదించాడు. కల్యాణ్ జల్‌పల్లి శ్రీరాంకాలనీకి చెందిన తన స్నేహితుడు ఆటో డ్రైవర్ జర్పతి శివకుమార్ ఎలియాస్ చింటు(19)ను సంప్రదించి మత్తు ఇంజక్షన్లు కావాలన్నాడు. చింటు తన వద్ద ఆ మందు లేదని, మరో మందు నాలుగు వయల్స్ ఉన్నాయని చెప్పాడు. ఇద్దరు శివకుమార్ ఇంటికి వెళ్లి నాలుగు వయల్స్ రూ.2వేలకు కొన్నారు. సయ్యద్ ఇర్ఫాన్, సైఫ్ బిన్ అక్రమ్ ఆటోలో చాంద్రాయణగుట్ట చౌరస్తాకు రాగా జహంగీర్‌ఖాన్, కల్యాణ్‌లు అక్కడ వేచి ఉన్నారు. నలుగురు ఆటోలో బంగారుమైసమ్మ చౌరస్తా సమీపంలోని ఫారూఖ్-ఎ-ఆజం మసీదు ఎదురుగా పైవంతెన దిగువన ఆటోను నిలిపారు. సూదిమందు వయల్స్ తీసుకున్న సయ్యద్ ఇర్ఫాన్ మొదట 1 ఎంఎల్ సూదిమందును సైఫ్ బిన్ అక్రమ్‌కు ఇంజెక్ట్ చేశాడు. వెంటనే సైఫ్ మత్తులోకి జారి కిందపడిపోయాడు. వ్యవహారం శ్రుతిమించుతోందని గమనించిన కల్యాణ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఇర్ఫాన్ 5 ఎంఎల్ మోతాదు సూదిమందును జహంగీర్‌ఖాన్ చేతికిచ్చాడు. తర్వాత తనూ 4 ఎంఎల్ మోతాదులో సూదిమందు తీసుకుని ఇద్దరూ ఆటోలో కూర్చుని మత్తులోకి జారుకున్నారు. కొద్దిసేపటికి తేరుకున్న సైఫ్ ఆటోలో ఉన్న ఇద్దరిని తట్టిలేపగా స్పందన లేదు. వారిద్దరూ మత్తులో ఉన్నారని భావించిన సైఫ్.. ఇర్ఫాన్ జేబులోని చరవాణితో ఫొటో తీసి చరవాణిని మళ్లీ జేబులో పెట్టి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఆటోలో ఇద్దరు విగతజీవులుగా పడిఉండడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కల్యాణ్‌ను విచారించగా వయల్స్ శివకుమార్ వద్ద కొన్నానని చెప్పాడు. శివకుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా జల్‌పల్లి శ్రీరాంకాలనికి చెందిన చౌడె ఆకాశ్(23) నుంచి కొనుగోలు చేశానని చెప్పాడు. ఆకాశ్‌ను పోలీసులు ప్రశ్నించగా చిక్కడపల్లిలోని ఏబీఎస్ ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్ నుంచి నాలుగు వయల్స్ సూదిమందును చోరీ చేశానని చెప్పాడు. ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.

## జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



డిసెంబర్ 11, 2025: 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని దొనబండ, సబ్బెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెద్దంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 80.04 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా 2 నిమిషాల పాటు దంతాలను బ్రష్‌తో తోమాలి



హైదరాబాద్ డిసెంబర్ 11: అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి. కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది. దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

### ఇతరుల టూత్ బ్రష్‌లతో కలిపి ఉంచకూడదు

ఒకే బాక్స్‌లో అన్ని టూత్‌బ్రష్‌లను కూడా ఉంచకూడదు. లేదంటే ఇతరుల బ్రష్‌లలో ఉండే బాక్టీరియా మన బ్రష్‌లపై కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మన నోట్లో ఎల్లప్పుడూ 200 నుంచి 500 రకాల బాక్టీరియా నివాసం ఉంటుందట. దీన్ని నివారించాలంటే రోజుకి కనీసం 2 సార్లు, ప్రతి సారి 2 నిమిషాల పాటు దంతాలను తోముకోవాలట. అలా తోముకోకపోతే బాక్టీరియా మొత్తం అలాగే ఉండి నోటి దుర్వాసన, దంత క్షయం వంటి సమస్యలు వస్తాయి. టూత్‌బ్రష్‌పై ఎలాంటి క్యాప్ ఉంచకూడదు. దీని వల్ల బ్రిజిల్స్‌పై బాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది మన దంతాలకు సమస్యలను కలగజేస్తుంది. ఇక ఓ సంస్థ చేపట్టిన సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజల్లో అధిక శాతం మంది నిత్యం 45 నుంచి 70 సెకండ్లలోపే దంతాలను తోమడం ముగించేస్తారని తేలింది. కానీ తప్పనిసరిగా 2 నిమిషాల పాటు దంతాలను తోమాల్సిందేనని దంత వైద్యులు చెబుతున్నారు.

## వృద్ధులు, దివ్యాంగులకు ఓటు ఇబ్బందులు..



సారంగాపూర్ : గత శాసనసభ, లోక్‌సభ ఎన్నికల సమయంలో వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం కల్పించారు. ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో ఆ వెసులుబాటు లేక చాలా మంది ఓటు వేయలేని పరిస్థితి నెలకొంది. ఇది బరిలో నిలిచిన అభ్యర్థులకూ సవాల్‌గానే ఉంది. వృద్ధులు, 40 శాతం మించి వైకల్యం కలిగిన దివ్యాంగులతో పాటు అత్యవసర సేవల సిబ్బందికి ఇంటి వద్ద ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. బీఎల్‌వోలు (బూత్ లెవెల్ అధికారులు) ఇళ్లకు వెళ్లి తపాలా ఓటు వేయాలనుకుంటున్న వారికి 12డీ ఫారం పూరించి రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకుంటే ఓటు హక్కు అవకాశం కల్పించారు. ఆర్వో ఆమోదం తెలిపితే సంబంధిత ఓటరు పోలింగ్ కేంద్రంలో మళ్లీ ఓటు వేసే అవకాశం లేకుండా ఉండేది. ప్రస్తుతం జిల్లాలోని 385 పంచాయతీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటి విడత ఈ నెల 11న, రెండో విడత 14న, మూడో విడత 17న జరగనున్నాయి. జిల్లాలో దాదాపు 6 లక్షలకు పైగా ఓటర్లుండగా, వృద్ధులు, దివ్యాంగులు ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో ఉంటారు.రెండేళ్ల కిందట జరిగిన శాసనసభ ఎన్నికల్లో జిల్లాలో దాదాపు 12 వేల మందికి పైగా 80 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న ఓటర్లున్నట్లు అధికారులు గుర్తించి ఇంటి వద్ద ఓటు అవకాశం కల్పించారు. ఇందులో 80 ఏళ్లకు పైబడిన వారు 10,089 మంది కాగా పురుషులు 3,740 మంది, మహిళలు 6,341 మంది ఉన్నారు. 90 నుంచి 99 ఏళ్ల వయసు వారు మొత్తం 1,849 మంది ఉండగా అందులో 609 మంది పురుషులు, 1,240 మంది మహిళలున్నారు. 100 నుంచి 109 ఏళ్ల వయసున్న వారు 45 మంది ఉన్నట్లు అప్పట్లో గుర్తించి ఓటు వేసే అవకాశం కల్పించారు. ప్రస్తుతం 80 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న వారిని గుర్తించకపోవడంతో వారికి ఇంటి వద్ద ఓటు వేసే అవకాశం లేకుండా పోయింది. మరో వైపు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకే ఓటు వేసే అవకాశం ఉండటంతో వృద్ధులు, దివ్యాంగులు, నడవవలేని వారికి తీవ్ర ఇబ్బందులు తప్పవు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో ఇంటి నుంచి ఓటు వేసే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించలేదని సారంగాపూర్ ఎంపీడీవో మహ్మద్ సలీం తెలిపారు.

## ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం 74 మందికి షో కాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్



నారాయణపేట డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి)ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించి గైర్హాజరు అయిన 74 మంది ఎన్నికల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల విధులకు జిల్లా వ్యాప్తంగా 74 మంది ఎన్నికల సిబ్బంది గైర్హాజరయ్యారని, వారికి షోకాస్ నోటీసులు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించండి..

### సర్పంచ్ అభ్యర్థి పేసరు రాణిగోవర్ధన్ రెడ్డి



ఖానాపురం, డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా నన్ను గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి పేసరు రాణిగోవర్ధన్ రెడ్డి గ్రామ ప్రజలకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రానిగోవర్ధన్ రెడ్డి కత్తెర గుర్తుతో వార్డు సభ్యులతో కలిసి విస్తృతంగా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఇంటిల్లిపాదికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచిని వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఓటర్లను కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్ల తోపాటు అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఓటర్కు తెలుపుతూ, ఈనెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నన్ను నా ప్యానెల్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను నాయకులు కార్యకర్తలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ బుధరావుపేట సర్పంచ్ అభ్యర్థి రాణి గోవర్ధన్ రెడ్డి.

## భద్రాచల రామయ్యను దర్శించుకున్న సాధువులు, పీఠాధిపతులు



భద్రాచలం: గోదావరి నది పరిక్రమణ పేరిట ఇటీవల సాధువులు, పీఠాధిపతులు యోగులు గోదావరి జన్మ స్థానమైన మహారాష్ట్రలోని నాసిక్ నుంచి యాత్ర ప్రారంభించారు. వీరు ఇప్పటికే బాసరను దర్శించుకుని బుధవారం రాత్రి భద్రాచలం చేరుకుని రామయ్యను దర్శించుకున్నారు. ఈఓ దామోదర్‌రావు, ఏఈఓ శ్రావణ్‌కుమార్, పీఆర్వో సాయిబాబా సాదర స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలోని ధ్రువమూర్తులతో పాటు అనుబంధంగా ఉన్న ఆంజనేయుణ్ని, లక్ష్మీతాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానాచార్యులు స్థలసాయి, ప్రధానార్చకులు సీతారామానుజాచార్యులు, రామాయణ పారాయణదారు కృష్ణమాచార్యులు ఈ క్షేత్ర విశిష్టతను వివరించి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా సాధువులు మాట్లాడుతు ప్రకృతి అందాలను జీవ నదుల ఒడ్డున ఉన్న పుణ్య క్షేత్రాలను దర్శించుకోవడం సంతోషం కలిగిస్తుందని ఇలాంటి నదులను కాపాడుకుని ధర్మాన్ని రక్షించుకోవాలని సూచించారు.భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి వారానికి ఒకసారి ఉండే తిరుమంజనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మంత్రోచ్చారణ మధ్య ఈ క్రతువును కమనీయంగా కొనసాగించిన అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. రామయ్య తండ్రి దివి నుంచి భువికి దిగివచ్చిన తీరును వైదిక పెద్దలు చెప్పి అలరించారు. వధూవరుల గోత్ర నామాలు చదివి సీతమ్మకు పవిత్రమైన యోక్త్రాన్ని, రామయ్యకు యజ్ఞోపవీతాన్ని అలంకరించారు. మాంగళ్యధారణ వేడుక నయనానందకరమైంది. తలంబ్రాల సన్నివేశం ఆధ్యాత్మికతను పెంచగా దర్బారు సేవ మరింత వైభవాన్ని సంతరింపజేసింది.

## ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వలస ఓటర్లకు వల



మహబూబాబాద్ : పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వలస ఓటర్లకు వల విసురుతున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి ఎక్కువగా హైదరాబాద్, కరీంనగర్ పొరుగు రాష్ట్రాలు కర్ణాటక, మహారాష్ట్ర, చెన్నై, బెంగుళూర్, సూరత్‌కు వలస పోయినవారున్నారు. తొలివిడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో అభ్యర్థులు వారి చిరునామా, ఫోన్ నంబర్లు సేకరించి వారిని తీసుకువచ్చే బాధ్యతలను సమర్థులైనవారికి అప్పగించారు. రెండో, మూడో విడత ఎన్నికల జరిగే గ్రామాల అభ్యర్థులు వలస ఓటర్లను రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట, చెన్నరావుపేట ప్రాంతాల నుంచి హైదరాబాద్ పట్టణానికి అధికంగా వెళ్లారు.కురవి నుంచి చెంచులు సంచార జీవనం సాగిస్తున్నారు. నర్సింహులపేట మండలం నుంచి వడ్డెర సామాజిక వర్గం వారు కరీంనగర్ ప్రాంతాల్లో వలస జీవనం సాగిస్తున్నారు. హైదరాబాద్‌లో కూలీ పనులు, ఇంటి పనులు, వివిధ కంపెనీల్లో కాపలాదారు, ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ పనులకు వెళ్లారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ ప్రాంతాల నుంచి నేత కార్మికులు సూరత్ వెళుతుంటారు. ఈ జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి పిల్లల చదువులు, భవన నిర్మాణ పనుల కోసం జిల్లా కేంద్రానికి వలస వెళ్లారు.భూపాలపల్లి జిల్లా చేనేత కార్మికులు సూరత్, యువకులు, ఇతరులు హైదరాబాద్‌కు వెళ్లారు.ములుగు జిల్లా నుంచి నిరుద్యోగులు వివిధ సంస్థల్లో ఉద్యోగం కోసం హైదరాబాద్ వలస వెళ్లారు.జనగామ జిల్లాలో సాగునీటి సౌకర్యం లేక అనేక మంది రైతులు హైదరాబాద్‌కు వెళ్లి చిరువ్యాపారాలు, కూలీ పనులు చేసేందుకు ఎక్కువగా బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల ప్రాంతాల నుంచి అనేక కుటుంబాలు వలస వెళ్లాయి. చేనేత కార్మికులు, ముంబై, సూరత్‌కు, వడ్డెర

# జిల్లాలో మొదటి విడత పోలింగ్ శాతం 77.68

## మొత్తం 2,18,194 ఓట్లలో పోలైన ఓట్లు 1,69,846

కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత ఎన్నికల పోలింగ్ 77.68 శాతం నమోదు అయింది భీమారం ఇబ్రహీంపట్నం కథలాపూర్ కోరుట్ల మల్లాపూర్ మేడిపెల్లి మెట్ పెల్లి మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు 7 మండలాల్లో కలిపి మొత్తం ఓట్లు 2,18,194 ఉండగా 1,69,846 పోల్ అయ్యాయి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 77.68 శాతం పోలింగ్ నమోదు అయిందిలిమండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..భీమారం మండలంలో మొత్తం ఓటర్లు 17,577మంది ఉండగా 13,476 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 76.67 శాతం నమోదు అయింది ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం ఓటర్లు 30,465 మంది ఉండగా 23,802 మంది ఓటు హక్కు్ మండలంలో మొత్తం ఓటర్లు 37,516 మంది ఉండగా 28,042 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 74.75 శాతం నమోదు అయింది కోరుట్ల మండలంలో మొత్తం ఓటర్లు 31,243 మంది ఉండగా 24,617 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 78.79 శాతం నమోదు అయింది మల్లపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 41,103 మంది ఉండగా 32,913 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 80.07 శాతం నమోదు అయింది మేడిపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 24,251 మంది ఉండగా 18,777 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 77.43 శాతం నమోదు అయింది మెట్ పెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 36,039 మంది ఉండగా 27,859 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 77.3 శాతం నమోదు అయింది

# జిల్లా పరిధిలో ప్రశాంతంగా జరుగుతున్న మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు...

### జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించారు ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు పెట్రోలింగ్ వాహనాలు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి ఎస్పీ అశోక్ కుమార్ భద్రత పరమైన పలు సూచనలు చేశారు

# గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పూదరి వెన్నెల గోపిని గెలిపించండి...

### ఇంటింటా ప్రచారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి





జగిత్యాల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన హబ్సిపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పూదరి వెన్నెల–గోపి ని గెలిపించాలని కోరుతూ గ్రామంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అందజేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ బిజెపి సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటేసి పుదరి వెన్నెల–గోపి ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు ఇట్టి ప్రచార కార్యక్రమంలో జగిత్యాల మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్ ఏలేటి రమణ రెడ్డి గుడికందుల లచ్చన్న కళ్లెం బాలకృష్ణారెడ్డి ఎనగందుల ఉమాపతి అంకతి సత్యనారాయణ కణపతి వంశీకృష్ణ ధర్మేంధర్ చారి కంది అంజిరెడ్డి తల్లా శ్రీనివాస్ శివ కాంత గ్రామ యూత్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కును వినియోగించుకున్న జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

# జల కాలుష్యంకి శాశ్వత పరిష్కారం అందించాలి

### హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ అండ్ సీవరేజ్ బోర్డ్ కు 133.5 కోట్లరూపాయల నిధులు మంజూరు చేయాలి

### కేంద్ర జల శక్తి మంత్రివర్యులు సిఆర్ పాటిల్ ను కలిసిన ఎంపి ఈటల రాజేందర్



న్యూ డిల్లీ డిసెంబర్ 11 జల కాలుష్యంకి శాశ్వత పరిష్కారం అందించాలని కోరుతు కేంద్ర జల శక్తి మంత్రివర్యులు సిఆర్ పాటిల్ ను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కలిసిన వినతి పత్రం సమర్పించారు. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. బహుళ అంతస్తులు భవనాలు నిర్మించడం వల్ల జన సాంద్రత పెరిగింది. కానీ ఎప్పుడో నిర్మించిన మురుగునీటి పారుదల వ్యవస్థ మాత్రమే ఉండడం వల్ల నిత్యం డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పాటు చెరువులలోకి, నదులలోకి ఈ మురుగు నీరు చేరటం వల్ల అవి కలుషితం అవుతున్నాయి. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. కొత్తగా ఏర్పడుతున్న కాలనీలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. జల కాలుష్యం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం అందించాల్సిన అవసరం ఉంది. %చీఫ్‌అశీఖుశ్రీ =అజవతీ జశీఅంవతీజుఅశీఅ ణఱతీవషశీతీఎవ (చీ=జణ%) ద్వారా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ అండ్ సీవరేజ్ బోర్డ్ కు 133.5 కోట్లరూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు.

# రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన రైసింగ్ హై స్కూల్ విద్యార్థులు...



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) విశ్వం ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ ఎగ్జామ్లో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు స్టార్ జూనియర్స్ లో నీదా ఆనమ్ సీనియర్ లెవెల్ 4 లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు శుభశ్రీ రెడ్డి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు వీరిని డాక్టర్ ఏ శ్రీనివాస్ రెడ్డి అజయ్ రెడ్డిలు మెమొంటోలు అందజేసి శాలువాతో సత్కరించారు ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కుడేల రాజేంద్రప్రసాద్ సన్మానించి విద్యార్థుల్లో మ్యాథ్స్ అంటే ఎంతో భయం ఉంటుందని అబాకస్ నేర్చుకోవడం వల్ల పిల్లలలో సృజనాత్మకత శక్తి జ్ఞాపకశక్తి పెంపొందడమే కాకుండా మ్యాస్ అంటే భయం వీడి ఉన్నతంగా ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూడేల లత డైరెక్టర్లు చిప్ప మోహన్ షహనాజ్ బేగం అధ్యాపకులు వెన్నెల సుమయ్య లుబ్నా కార్తీక్ సుమన్ రెడ్డి సంజన జ్యోతి మౌనిక అంకిత అనూష నాగరాజ్ కవిత రమ్య లత భవాని విద్యారాణి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయడం వల్లనే అభివృద్ధి సాధ్యం...

### ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్





జగిత్యాల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని ఎన్ హెచ్ 563 అంబారీపేట అంతర్గాం గ్రామాల వద్ద ఫై ఓవర్ అండ్ అండర్ పాస్ ఏర్పాటు ఎన్హెచ్63 రోడ్డులో అనంతరం వంతెన నిర్మాణం కోసం ఎన్ హెచ్ 61 రోడ్డులో చలిగల్ సింగారావుపేట ఇటిక్యాల గ్రామాల వద్ద హై లెవెల్ బిట్స్ ఉన్న నిర్మాణం కోరుతూ బోర్లపల్లి జగన్నాథ్ పూర్ హై లెవెల్ వంతన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని గతంలో తేదీ 11 11 2025 న దిశా మీటింగ్ కి విచ్చేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి వినతి పత్రానికి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ సమర్పించారు బోర్నపల్లి జగన్నాథ్ పూర్ హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వానికి ఆర్టికల్ 275 క్రింద ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు దీనిపై ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి నితీష్ గడ్కారీని కలిసి హైవేలపైన ప్రతిపాదనలకు నిధులు మంజూరు చేయాలని అలాగే దుర్గా దాస్ కేంద్ర గిరిజన శాఖ మంత్రిని కలిసి బోర్లపల్లి జగన్నాథ్ పూర్ వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు ఇందుకు ఎంపీ ధర్మపురి అరవింద్ కి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయడం వల్లనే ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయటం సాధ్యమవుతుందన్నారు

# సర్పంచ్ రంజిత్ ని అభినందించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మల్లాపూర్ మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన రంజిత్ రెడ్డి వార్డు మెంబర్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ యూత్ కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ పాషా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి



ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఎవడబ్బ సొమ్మని రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు %శా% ఇది ముమ్మాటికీ ఆర్థిక నేరమే నన్నారు. ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి %శా% ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారని హెచ్చరించారు. సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యే శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలి. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ఇవే డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలి. అంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటి మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి నిధులను మెస్సీ టూర్ కు మళ్లించినట్టు సమాచారం. ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో ఈ మూడు శాఖలకు కలిగే ప్రయోజనమేంటి దేశంలోనే అత్యుత్తమ పది క్రికెట్ గ్రౌండ్లలో ఒకటైన ఉప్పల్ స్టేడియానికి ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్ క్రికెట్ గ్రౌండును ఫుట్ బాల్ గ్రౌండుగా మార్చాలి. మ్యాచ్ ముగిసాక మళ్లీ దాన్ని క్రికెట్ గ్రౌండుగా మార్చాలి. దీని కోసం రూ.10 కోట్ల వరకు ఖర్చు కావచ్చుట. మరి ఇదంతా దుబారా కాదా, దీని వల్ల ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ నాణ్యత దెబ్బతినదా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సింగరేణి శాఖను సీఎం రేవంత్ టీమ్ కు స్పాన్సరుగా ఉండడానికి ఎందుకు అంగీకరించారో చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తిగా సరెండర్ అయ్యారు. భట్టి ఆర్థిక శాఖ బిల్లుల క్లియరెన్సుకు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నా సీఎం పట్టించుకోవడం లేదు. అందుకే ఇపుడు సీఎం రేవంత్ ఫుట్ బాల్ సరదా కోసం డిప్యూటీ సీఎం తన సింగరేణి శాఖ ద్వారా పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి కాలేజీ రోజుల్లో ఫుట్ బాల్ ఆడేవారట. అప్పటి సరదా తీర్చుకోవడం కోసం ఇపుడు మెస్సీతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్ముతో ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతున్నారు. ఒక గంటన్నర మ్యాచ్ కోసం సీఎం ముందుగా ప్రాక్టీస్ చేసుకోవడానికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఏకంగా ఫుట్ బాల్ గ్రౌండును ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి.లి రూ.వంద కోట్ల ప్రజాధనంతో నీ ఫుట్ బాల్ సరదా తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ... ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారు. గుర్తుంచుకో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగానే ఈ ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అని సిగ్గులేకుండా చెప్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఈ ఫుట్ బాల్ మ్యాచ్ తో తెలంగాణ ఎలా రైజింగ్ అవుతుందో చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ జరిగింది డిసెంబరు 8,9 తేదీల్లో. ఆ సమ్మిట్ ముగిసిన నాలుగు రోజులకు ఈ ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహిస్తూ, ఈ మ్యాచ్ సమ్మిట్ లో భాగమని చెప్పేందుకు మంత్రులకు సిగ్గుండాలి. అసలు రేవంత్ సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న విషయం ఈ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తెలుసా కేరళ ప్రభుత్వం ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించడం తమ వల్ల కాదని నిరాకరిస్తే, మెస్సీ ఇండియా టూర్ ను ప్లాన్ చేసిన ఈవెంట్ ఆర్గనైజేషన్ సీఎం రేవంత్ రెడ్డిని ముంబైలో కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరారు.

# సర్పంచ్ గా చీటీ స్వరూప వెంకట్రావు విజయం...



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కోరుట్ల మండలం సంగెం గ్రామ సర్పంచ్ గా మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటి వెంకట్రావు సతీమణి చీటీ స్వరూప వెంకట్రావు విజయం సాధించారు

# 89 మంది ఎన్నికల సిబ్బందికి షోకాజ్ నోటీసులు...

జగిత్యాల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) రెండవ సాధారణ ఎన్నికలు మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులు కేటాయించగా 89 మంది ఎన్నికల సిబ్బంది హాజరు కానందున షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

# టాస్ తో గెలుపొందిన వార్డు మెంబర్...

కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాలుగో వార్డులో పోటీ చేసిన ఇరువురు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో అధికారులు టాస్ వేశారు ఇట్టి టాస్ లో వేలుముల తిరుపతి వార్డు మెంబర్గా గెలిచినట్లు అధికారులు ప్రకటించారు టాస్ లో అదృష్టం తిరుపతిని వరించింది

# పోతారం గ్రామ సర్పంచ్ గా ధర్మపురి స్వప్న జలంధర్ గెలుపు...

కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పోతారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ధర్మపురి స్వప్న జలంధర్ ను గెలుపొందారు వీరిని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడుకు పెల్లి గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేకంగా అభినందించారు

# సర్పంచ్ ఎన్నికల్లో తల్లిపై కూతురు ఘన విజయం...



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం తిమ్మయ్య పల్లి గ్రామ సర్పంచ్ పదవి బీసీ మహిళా రిజర్వేషన్ అయ్యింది ఇట్టి రిజర్వేషన్ లో భాగంగా తల్లి గంగవ్వ కూతురు పల్లెపు సుమ ఇద్దరు పోటీ పడ్డ విషయం మనందరికీ తెలిసిందే గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా జరగగా ఇట్టి ఎన్నికల్లో సర్పంచ్ పదవి కూతురు సుమను వరించింది తల్లి గంగవ్వ కూతురు సుమ ఇద్దరు పోటీపడి హెూరాహెూరీగా ప్రచారం నిర్వహించిన విశేషం ఎక్కడైనా తల్లి కి కూతురు అంటే ఎంతో ఇష్టం అలాగే కూతురిని ఇంటి ఆడబిడ్డగా చూసుకునే సాంప్రదాయం మనది అలాంటి సాంప్రదాయాన్ని కాదని తల్లి కూతురు ప్రేమ వివాహం చేసుకుందని అక్కస్సుతో తల్లి కూతురు పై పోటీ చేయగా ఎట్టకేలకు గెలుపు కూతురునే వరించింది ఈ సందర్భంగా గ్రామంలో గ్రామస్తులు సంబరాలు నిర్వహించుకున్నారు

# సర్పంచ్ సుమ అశోక్ దంపతులను సన్మానించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం తిమ్మయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన పల్లెపు సుమ అశోక్ దంపతులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఆర్ భూమయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ పాషా తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో మెదటి విడత పోలింగ్ నిర్వహణ పూర్తి...


## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ వివిధ గ్రామాల్లో మెదటి విడత పోలింగ్ ప్రక్రియ పరిశీలన...

కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) మొదటి విడత 7 మండలాల్లోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు గురువారం మేడిపల్లి మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామం భీమారం మండల కేంద్రంలోని కమ్మరిపేట కోరుట్ల మండలంలోని సంగెం నాగులపేట్ అయిలాపూర్ గ్రామాలు మెట్ పెల్లి మండలంలోని వెల్లుల్ల జగ్గసాగర్ గ్రామాలు ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు మెట్ పెల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ జిల్లా సాధారణ పరిశీలకులు జి రమేష్ తో కలిసి పోలింగ్ జరుగుతున్న కేంద్రాలను పరిశీలించారు ఓటరు ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు పోలింగ్ నిర్వహణను ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం లోపలికి అనుమతించకూడదని ఎన్నికల అధికారులను ఆదేశించారు ఈ పరిశీలనలో



గౌడ్ జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి డిపివో రఘువరన్ జిల్లా నోడల్ అధికారులు కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి శ్రీనివాస్ ఎమ్మార్వో లు ఎంపిడివో లు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ పిల్లల సాధికారత, రైతు సముదాయాల బలోపేతం “మేక్ దెమ్ షైన్”




ముంబై, డిసెంబర్ 25, 2025: జీవవిజ్ఞాన రంగాల్లో విశ్వవ్యాప్తమైన గుర్తింపు కలిగిన సంస్థ “బేయర్”, తన నూతన సామాజిక కార్యక్రమం “నాటివో %-% మేక్ దెమ్ షైన్” ప్రారంభించినట్టు ప్రకటించింది. భారతదేశంలోని రైతు కుటుంబాల్లోని పిల్లలకు అభ్యాసన మార్గాలను అందించాలనే ధ్యేయంతో ఈ సామాజిక ప్రభావ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ప్రతి పిల్లవాడు ఎక్కడ జన్మించినా, తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగే అవకాశం పొందాలి అనే విశ్వాసం మీద ఈ కార్యక్రమం ఆధారపడి ఉంది. ఆసక్తిని రగిలించే, అనుభవాత్మకమైన చదువు ద్వారా గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసం, కుతూహలం, నైపుణ్యాలను పెంపొందించడం దీని లక్ష్యం.గత 15 ఏళ్లుగా, బేయర్ యొక్క ప్రముఖ శిలీంద్రనాశిని బ్రాండ్ ‘నాటివో’ నాణ్యమైన , నమ్మకమైన, రాజీలేని పంట రక్షణను అందించడం ద్వారా భారత రైతుల విశ్వాసాన్ని గెలుచుకుంది. వేలాది పొలాల్లో “ధాన్యం ప్రకాశించటానికి” సహాయపడటం ద్వారా భారతదేశ రైతుల నమ్మకాన్ని సంపాదించుకుంది. ఈ చొరవతో, నాటివో తన ఉద్దేశ్యాన్ని పంటలకు మించి విస్తరించింది. మెరిసే పంటల నుండి మెరిసే భవిష్యత్తుల దిశగా. రైతుల పట్ల గల గౌరవం వాళ్ల సమాజ అభ్యున్నతికి కట్టుబడిన ఉన్నతమైన నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. ప్రతి నాటివో ప్యాక్ కొనుగోలు చేసినప్పుడు, దాని ద్వారా లభించే కొంత భాగం గ్రామీణ పిల్లల విద్యా అభివృద్ధి స్వావలంబన కోసం వినియోగించబడుతుంది. డిజిటల్ పరిణామం వ్యవసాయ రంగాన్ని వేగంగా మలుస్తున్న ఈ కాలంలో, భారత గ్రామీణ యువత ప్రతిభావంతులుగా, నేర్చుకోవడానికి ఆసక్తిగలవారుగా ఉన్నప్పటికీ, విస్తృతమైన నేర్చుకునే అవకాశాల లోపం ఉంది. ‘మేక్ దెమ్ షైన్’ ఈ లోటును పూడ్చుతూ విద్య, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన నాయకత్వాన్ని పెంచే అనుభవ అవకాశాలను కల్పిస్తుంది। తద్వారా యువత పెద్ద కలలు కనడానికి, దృఢంగా ఎదగడానికి ప్రేరణ పొందుతుంది. ఈ కార్యక్రమం ప్రోటోవిలేజ్లో ఇంటిగ్రేటర్ ఫౌండేషన్తో కలసి అమలవుతుంది. గ్రామీణ సమాజాల్లో స్వావలంబనను ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తున్న ఈ సంస్థతో భాగస్వామ్యంలో రెండు వారాల పాటు జరిగే క్రమబద్ధమైన కార్యక్రమము రూపొందించబడింది. మొట్టమొదటి దశలో 100 మంది గ్రామీణ పిల్లలతో కూడిన మొదటి బ్యాచ్, నైపుణ్యాలు, వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడానికి రూపొందించబడింది. పాఠ్యాంశాలు పిల్లలను లోపలి నుండి బలోపేతం చేయడంపై దృష్టి పెడతాయి - మొదట అనుసంధానించబడిన అభ్యాసాలు యోగా ద్వారా భావోద్వేగ సమతుల్యత, స్వీయ-అవగాహన కరుణను నిర్మించడం, ఆపై వ్యవసాయం, జీవావరణ శాస్త్రం మరియు వ్యవస్థాపకత వంటి నిజమైన సమాజ సందర్భాలలో ఆచరణాత్మక స్టెమ్ అభ్యాసంతో వారి ఉత్సుకతను విస్తరించడం. చివరగా, స్కేట్బోర్డింగ్ వంటి క్రీడల ద్వారా నాయకత్వం ఆత్మవిశ్వాసం పెంపొందించబడతాయి, పట్టుదల, సృజనాత్మకత స్వీయ వ్యక్తీకరణను ప్రోత్సహిస్తాయి. ఈ కార్యక్రమం విద్యా ప్రతిభ దాటి వ్యక్తిత్వ వికాసం వైపు దృష్టి సారిస్తుంది। ప్రత్యక్ష అనుభవం ద్వారా పిల్లలలోని అంతర్గత సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు ప్రయత్నిస్తుంది. ఉత్తమంగా రాణించిన సత్కరించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బలమైన పునాదిని కలిగిన నాటివో, వరి రైతుల మధ్య దీర్ఘకాలిక బంధాన్ని నిర్మించుకుంది. ‘మేక్ దెమ్ షైన్’ ద్వారా రైతులు తమ సమాజ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టే అర్థవంతమైన మార్గం పొందుతున్నారు। ప్రతి కొనుగోలు ఒక నూతన అభ్యాసన ప్రయాణాన్ని ప్రోత్సహిస్తుంది.

# బీఆర్ఎస్ కు జై కొట్టింది లగచర్ల

## సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో చెడు అనుభవం
## కాంగ్రెస్ మద్దతుదారురాలు, సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్యా యత్నం


మహబూబ్నగర్ డిసెంబర్ 11 : సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో భూమి కోసం పోరాటం చేసిన లగచర్ల బీఆర్ఎస్ కు జై కొట్టింది. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన అక్కడి గిరిజనులు తమకు ఆపదగా నిలిచిన బీఆర్ఎస్కు జేజేలు పలికారు. దుద్యాల మండలంలోని సత్తారుకుంట తండాలో మూడవత్ పూజ , రోటిబండ తండాలో రుక్కమ్మ బీఆర్ఎస్ మద్దతుతో విజయం సాధించారు. లగచర్ల, హకీంపేట గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ ఎదురీదుతుంది. సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ఇక్కడి భూములను చెరబడుతూ గిరిజనులను తరిమికొట్టే విధంగా ఫార్మ క్లస్టర్కు బీజం వేసిన దానిపై లగచర్ల చారిత్రాత్మక పోరాటం జాతీయస్థాయిని ఆకర్షించింది. ఈ పోరాటం నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుల స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులే గెలుపొందారు. ఇక్కడి భూబాధితుల పోరాటానికి మద్దతు పలికిన బీఆర్ఎస్కు గిరిజన తండాలు జై కొట్టాయి. ఇప్పటికే రెండు చోట్ల సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొందగా మరో రెండుచోట్ల విజయం వైపు దూసుకెళుతున్నారు. కాంగ్రెస్ మద్దతుదారురాలు, సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్యా యత్నంసీఎం నియోజకవర్గంలో కాంగ్రెస్ మద్దతుదారురాలిగా పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం కలకలం సృష్టించింది. సర్పంచ్ అభ్యర్థిగా (కాంగ్రెస్)పోటీ చేసిన తెలుగు



లక్ష్మి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం సంచలనంగా మారింది. ఆమె ఎందుకు అఘాయిత్యానికి పాల్పడిందో వివరాలు తెలియాల్సి ఉంది

# మొదటి దఫా ఎలక్షన్స్‌లో 84.28 పోలింగ్ నమోదు

హైదరాబాద్ డిసెంబర్ 11తెలంగాణలో తొలి విడత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. 45,15,141 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫలితంగా మొదటి దఫా ఎలక్షన్స్‌లో 84.28 పోలింగ్ నమోదైంది. యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్ నమోదైంది. భద్రాద్దరి జల్లా కొత్తగూడెంలో అత్యల్పంగా 71.79 శాతం ఓటింగ్ రిజిష్టరైంది. ఆశ్చర్యంగా.. తొలి విడతలో మూడు సర్పంచి స్థానాలు లాటరీ ద్వారా తేలాయి. యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులకు 148 ఓట్లు వచ్చాయి. దాంతో, విజేతను తేల్చడం కోసం అధికారులు లాటరీ తీశారు. లాటరీలో బీఆర్ఎస్ అభ్యర్థి ఇండ్ల రాజయ్య సర్పంచ్‌గా ఎంపికయ్యారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం సూరం పల్లిలోనూ లాటరీ తప్పలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు సమానంగా 276 ఓట్లు వచ్చాయి. లాటరీ తీయగా బీఆర్ఎస్ బలపరిచిన మైలారం పోచయ్య సర్పంచ్ అయ్యారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చిన్న ఎల్క చెర్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు 212 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్‌లోనూ ఇద్దరికీ సమాన ఓట్లు రావడంతో అధికారులు.. టాస్ వేశారు. టాస్‌లో.. కాంగ్రెస్ అభ్యర్తి మరాఠి రాజ్‌కుమార్‌ను అదృష్టం వరించింది. ఇక రేగోడ్ మండలం కొండాపూర్‌లో ఒక్క ఓటు తేడాతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి బేగరి పాండరి గెలుపొందారు.



# లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

♦ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .రవికుమార్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 11 ,(వుదయం ప్రతినిధి);

స్కానింగ్ పరీక్షలు నిర్వహించి లింగ నిర్ధారణ చేసిన వైద్యులపై, యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కె రవికుమార్ అన్నారు గురువారం నాడు జిల్లా లోని అచ్చంపేట పట్టణంలోని శ్వేత స్కానింగ్ సెంటర్, ఎం ఎం ఆర్ హాస్పిటల్, శ్రీ సాయి హాస్పిటల్, మైత్రి హాస్పిటల్, శ్రీ చరిత్ర సాయి హాస్పిటల్ ను అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రైవేట్ హాస్పిటల్ లో స్కానింగ్ చేసిన గర్భిణీ స్త్రీల వివరాలను, నిర్వహిస్తున్న రికార్డులను మరియు నివేదికలను పరిశీలించి లింగ నిర్ధారణ నిషేధ చట్టం బోర్డులను తప్పక హాస్పిటల్ బయట , లోపల తప్పకుండా ప్రదర్శించాలని, గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి అవగాహన కలిగించాలని తెలియజేశారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ లోని పరీక్షించిన గర్భవతుల నివేదికలను మరియు రికార్డులను క్రాస్ చెక్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఏ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే 8500879884 నెంబర్ కు ఫోన్ చేయాలని, వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి జి. రాజ గోపాలాచారి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ డిపిఎంవో మధుమోహన్, అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్ తదితరులు పాల్గొన్నారు



## రెండో విడత పోలింగ్ జరిగే మండలాల్లో

# ప్రచార కార్యక్రమాలు నిషేధం

♦ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్ డిసెంబర్11,(వుదయం ప్రతినిధి);

జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే నారాయణపేట,దామారగిద్ధ, ధన్వాడ, మరికల్ మండలాల పరిధిలో ఈ నెల 12 సాయంత్రం 5 గంటల వరకే ఎన్నికల ప్రచారం ముగించాలని, ఆ రోజు సాయంత్రం 5 గంటల తర్వాత నుంచి ప్రచార కార్యక్రమాలు నిషేధం అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఆయా మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుందని ఆమె తెలిపారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని ఆమె తెలిపారు. 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై మండలాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**పోలింగ్ జరిగే మండలాల్లో స్థానిక సెలవు....**

గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విడతల వారీగా ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో పోలింగ్ రోజున, పోలింగ్ ముందు రోజున విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరిగే నారాయణ పేట, దామర గిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల్లో పోలింగ్ జరిగే ఈనెల 14న ఆదివారం, ముందు రోజు 13న రెండవ శనివారం సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. మూడవ విడతలో ఎన్నికలు జరిగే మక్తల్, మాగనురు, కృష్ణా, నర్వ, ఊట్కూరు మండలాల్లో పోలింగ్ రోజు ఈ నెల 17వ తేదీన, ముందు రోజు 16వ తేదీన అన్ని విద్యాసంస్థలకు సెలవులు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. సెలవులను వినియోగించుకొని ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు.



# బి ఆర్ ఎస్ నాయకుడు మృతి



♦ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి

నారాయణపేట టౌన్ డిసెంబర్11,(వుదయం ప్రతినిధి);

జిల్లా కేంద్రంలోని 6వ వార్డు బీసీ కాలనీలోని సీనియర్ నాయకుడు నారాయణ గురువారం తెల్లవారుజామున అనా–రోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి భౌతిక గాయానికి పూలమాలవేస ఘనంగా ని–వాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. ధన్వాడ మండల కేంద్రంలోని పార్టీ సీనియర్ నాయకులు కొండారెడ్డి కొద్దిరోజుల క్రితం అనారో–గ్యంతో బాధ పడుతున్నాడు. ఈవిషయం తెలుసుకొని మాజీ శాసనసభ్యులు యస్. రాజేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి పరా–మర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. తదుపరి ధన్వాడ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ ఓటు వేసి గెలిపించాలని గ్రామ నాయకులకు కోరారు. నారా–యణపేట మండలం జాజాపూర్, కోటకొండ గ్రామాలలో పర్యటించి బి.ఆర్.యస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని నాయకులకు, కార్యకర్తలకు కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఆ గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

# మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా



♦ నాగిరెడ్డి

నారాయణపేట టౌన్ డిసెంబర్11,(వుదయం ప్రతినిధి);

నారాయణపేట మండలం సింగారం పంచాయితీ సర్పంచ్ గా మళ్ళీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మాజీ సర్పంచ్,బిజెపి బలపరిచిన అభ్యర్థి కొత్తకాపు నాగిరెడ్డి గ్రామస్తులకు భరోసా ఇస్తున్నారు.గ్రామానికి అవసరం అయిన సి సి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , అంగన్ వాడి భవనం,మహిళ సమాఖ్య భవనానికి ప్రహారీ గోడ నిర్మిస్తానని చెప్పారు.ప్రధానంగా ప్రధాని నరేంద్రమోడీ ఆశిస్తున్న విద్యా,వైద్య,పారిశుధ్యం మెరుగుకు కృషి చేస్తానని అన్నారు.ఆదరించి గెలిపిస్తే మాట నిలుపు కుంటానని ఎంపి.అరుణమ్మ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో స్టేజ్2 ఆర్వోల పాత్ర కీలకం

♦ మండల ప్రత్యేక అధికారి, డీఈఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 11, (వుదయం ప్రతినిధి);

రెండో విడత ఎన్నికల్లో భాగంగా తిమ్మాజీపేట మండలం పరిధిలోని పంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్ 2 ఆర్వోల పాత్ర కీలకమని జిల్లా విద్యా శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి రమేష్ కుమార్ అన్నారు.

గురువారం తిమ్మాజీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో తిమ్మాజీపేట మండలం ఎంపీడీవో ఇతర అధికారులతో కలిసి రెండో విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణలో భాగంగా స్టేజ్2 రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

**ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ....**

ఎన్నికల నిర్వహణలో స్టేజ్2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓట్లలెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణ పూర్తి పారదర్శకంగా జరిగేలా చూ డా ల న్నా రు . మండలంలో ఎలాంటి పొరపాట్లకు, వివాదాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణలో ఎన్నికల నిర్వహణ జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతీల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి మొదటగా వార్డు సభ్యుల స్థానాలకు, అనంతరం సర్పంచ్ స్థానానికి ఓట్ల లెక్కింపు చేపట్టి ఉప సర్పంచను ఎన్నుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో ఉపయోగించే సామగ్రి కవర్లు, పోలింగ్ కేంద్రాల్లో కుర్చీలు, టేబుళ్లు, వెలుతురు సక్రమంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కౌంటింగ్ ముందు పీవో డైరీ, బ్యాలెట్ పేపర్, అకౌంట్ పేపర్ సీల్, జోనల్ అధికారులను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో శాంతిభద్రతలపై పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

